# FIRST AID VALEDICTORY FUNCTION(CHIEF GUEST DIST. COLLECTOR)- 4-02-2023

District Collector Sri Dilli Rao who was the Chief Guest on the occasion of Valedictory session for First Aid Training Camp organised at KBN college premises said that students can achieve their goals in life only when they develop social skills. He further added that the students should have the philosophy of helping fellow man without selfishness. It is necessary for students to have talent in their education as well as to have discipline and humanity. They should develop a sense of kind nature to help the society. They should have a mindset like using the resources sparingly for future generations. On this occasion, the District Collector praised the services rendered by the Red Cross organization. Everyone should know first aid and cardiopulmonary resuscitation (CPR) in order to save others when they encounter problems like heart attack. District Red Cross Society Chairman Dr. G. Samaram said that youth plays an important role in the building of the nation. Sometimes to indulge in social service, one has to give up one's own profit. He said that the students were given first aid training in a way that would be useful to the society. Secretary of the college Sri Thunukuntla Srinivasu said that students should be socially conscious and responsible. Dr. V Narayana Rao, the principal of the college who presided over the meeting said that apart from education, KBN College is at the forefront of social service activities. After that, the certificates were given to the students by District collector who took the training. NSS Program Officer of the college Sri V Seshagiri Rao welcomed the program and West M.R.O Smt.Madhuri, Vice-Principals Dr. M Venkateswara Rao, Sri PL Ramesh POs Sri D Pawankumar, Sri N Sambasiva Rao and others participated in the program.

**CERTIFICATE DISTRIBUTIONS TO THE STUDENTS WHO PARTICIPATED IN THE FIRST AID TRAINING CAMP**









ఈనాడు
epaper.eenadu.net

# సామాజిక స్పృహ అవసరం


మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు, వేదికపై డాక్టర్ సమరం, తహసీల్దార్ మాధురి, ప్రిన్సిపల్ నారాయణరావు తదితరులు

**చిట్టినగర్, న్యూస్ టుడే:** ప్రతి విద్యార్థి సామాజిక స్పృహతో సేవ చేయాలని, అప్పుడే చక్కటి సమాజం ఏర్పడుతుందని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. కొత్తపేటలోని రెడ్‌క్రాస్ సొసైటీ, కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డాక్టర్ సమరం ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ ఇచ్చారు. పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాల అందజేత కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు- సామాజిక స్పృహ అనే అంశంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గుండెపోటు వంటి ఆకస్మిక సమస్యలు ఎదురైనప్పుడు వారిని కాపాడే విధంగా ప్రథమ చికిత్స, సీపీఆర్ వంటి చికిత్సలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని చెప్పారు. రెడ్‌క్రాస్ జిలా ఛైర్మన్ డాక్టర్ సమరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా ప్రధానమని అన్నారు. పశ్చిమ తహసీల్దార్ మాధురి, కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ వి. నారాయణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వీఎస్ రావు, సాంబశివరావు, పవన్‌కుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు రాధికా అశోక్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

Date : 05/02/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

సాక్షి

# సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** విద్యార్థులు సామాజిక స్పృహను పెంపొందించుకున్నప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రథమచికిత్స శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం, 'విద్యార్థులు-సామాజిక స్పృహ ' సదస్సు కార్యక్రమాలు ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ విద్యార్థులు స్వలాభాపేక్ష లేకుండా సాటి మనిషికి సహాయపడే తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ విద్యలో ప్రతిభ కలిగి ఉండడంతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, గౌరవ మర్యాదలు కలిగి ఉండటం అవసరమన్నారు. మంచి మాట తీరు ఉండడంతో పాటు సమాజంలో పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. రాబోయే తరాల కోసం వనరులను పొదుపుగా వాడటం వంటి సామాజిక ఆలోచన కలిగి ఉండాలన్నారు. నిత్యం ఉపయోగించే సాంకేతిక టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి మనిషి ఒక మానవత్వపు మనిషిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సమరం చేసిన సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. తోటి వారికి గుండె పోటు వంటి ఆకస్మిక సమస్యలు ఎదురయినప్పుడు వారిని కాపాడే విధంగా ప్రథమ చికిత్స, కార్డియోపల్మొనరీ పునర్జీవనం (సీపీఆర్) వంటి చికిత్సలు జిల్లాలో ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జీ సమరం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర చాల ముఖ్యమైందన్నారు. సామాజిక సేవ అలవాటు అవ్వాలంటే సొంత లాభం విడనాడాలన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రథమ చికిత్సకు సంబంధించిన శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక చైతన్యం కలిగి ఉండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యాబోధనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోను కేబీఎన్ కళాశాల ముందువరుసలో ఉందన్నారు. అనంతరం శిక్షణ తీసుకున్న విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీఎస్‌రావు స్వాగతం పలకగా పశ్చిమ ఎమ్మార్వో మాధురి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, పీఓలు డీ పవన్‌కుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

Date: 05/02/2023, Edition: Vijayawada(Vijayawada West), Page: 11
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి

# ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగి ఉండాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - వన్‌టౌన్** : స్వలాభాపేక్ష లేకుండా సాటి మనిషికి సహాయపడే తత్వాన్ని కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే సామాజిక అవగాహనా కలిగి ఉన్నట్లేతే ఇది సాధ్యమవుతుందని ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ఉద్బోధించారు. రెడ్ క్రాస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక కెబిఎన్ కళాశాలలో విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ క్లాస్సెస్ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు ముఖ్య అతిధిగా పాల్గొని కళాశాల విద్యార్థులకు "విద్యార్థులు సామాజిక స్పృహ" అంశంపై ప్రత్యేక అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా డా. సమరం చేసిన సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా నవంబర్ 23 నుండి డిసెంబర్ 20 వరకు రెడ్‌క్రాస్ నిర్వహించిన రెడ్ క్రాస్ యూత్ ట్రాస్క్‌ఫోర్స్ ట్రైనింగ్‌లో పాల్గొనిన కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో . జిల్లా రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ డా. సమరం, కాలేజీ ప్రిన్సిపాల్ వి. నారాయణరావు, కాలేజీ సెక్రటరీ టి. శ్రీనివాసరావు, పశ్చిమ మండల తహశీల్దార్ ఎం. మాధురి, రెడ్ క్రాస్ ప్రతినిధులు రాధికా అశోక్, సునీత, యోగ టీచర్ సాంబశివరావు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, పక్కన డాక్టర్ సమరం

Date: 2023-02-05, Edition:NTR, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

విశాలాంధ్ర

# ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహ ఉండాలి



**విశాలాంధ్ర-విజయవాడ**

(వన్‌టౌన్): రెడ్ క్రాస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక కబిఎన్ కళాశాలలో విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ క్లాస్సెస్ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ముఖ్య అతిధిగా పాల్గొని కళాశాల విద్యార్థులకు "విద్యార్థులు సామాజిక స్పృహ" అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. రక్తదానం చేయడంతో పాటు, తోటి వారికీ గుండె పోటు వంటి ఆకస్మిక సమస్యలు ఎదురయినప్పుడు వారిని కాపాడే విధంగా ప్రధమ చికిత్స, కార్డియోపల్మోనరీ పునర్జీవనం (సిపిఆర్) వంటి చికిత్సలు జిల్లాలో ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉండాలన్నారు. టెక్నాలజీ పై కూడా అవగాహనా కలిగి ఉండాలని కలెక్టర్ సూచిస్తూ ప్రతి మనిషి ఒక "సమరిటన్" మానవత్వపు మనిషిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా డా. సమరం చేసిన సేవలను కలెక్టర్ కొనియాడారు. ప్రిన్సిపాల్ నారాయణరావు, కాలేజీ సెక్రటరీ కరస్పాండెంట్ టి. శ్రీనివాసరావు, పశ్చిమ మండల తహశీల్దార్ మాధురి, రెడ్ క్రాస్ ప్రతినిధులు రాధికా అశోక్, సునీత, యోగ టీచర్ సాంధశివరావు తదితరులు పాల్గొన్నారు.

Date: 05/02/2023, Edition: 100(Krishna), Page: 1
Source : https://epaper.visalaandhra.com/